www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 1 సెప్టెంబర్ 2025
5
కాకినాడ



## నేడు యథావిధిగా పిజిఆర్ఎస్

ప్రజాశక్తి - కాకినాడ, పిఠాపురం
కలెక్టరేట్‌లో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. అలాగే పిఠాపురం పాడా కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని పాడా పీడీ చైతన్యవాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. పిజిఆర్ఎస్‌కు రాలేని అర్జీదారులు వారి యొక్క అర్జీలను meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. కావున అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు.

# 'పెళ్లి కానుక' అమలయ్యేనా.?

- నాటి టిడిపి పాలనలో అమలైన పథకం
- వైసిపి పాలనలో పెళ్లి కానుక సున్న
- పెండింగ్‌లో వేల దరఖాస్తులు
- ఎదురు చూస్తున్న దంపతులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి
టిడిపి ప్రభుత్వ పాలనలో అమలైన 'పెళ్లి కానుక' పథకం మళ్లీ అమలుకు నోచుకునేనా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గత వైసిపి సర్కారు ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేసింది. అమలు చేయాలనే డిమాండ్లు వధూవరుల నుంచి రావడంతో ఎట్టకేలకు కంటి తుడుపు చర్యగా అమలు చేసేందుకు పూనుకుంది. ఈ నేపథ్యంలో తూతూమంత్రంగా దరఖాస్తులను స్వీకరించి చేతులు దులుపుకుంది. చివరకు పథకాన్ని అమలు చేయకుండానే అధికారం కోల్పోయింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో పెళ్లి కానుకను మళ్లీ అమలు చేస్తారనే ఆశలు వధూవరుల నుంచి చిగురించాయి. గతంలో మేమే ఈ పథకాన్ని అమలు చేశామని, ఎంతో ఆదరణ పొందిన దీనిని మళ్లీ అమలు చేస్తామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. 2023 సెప్టెంబర్ 2న కాకినాడ రూరల్ అచ్చంపేట జంక్షన్ వద్ద 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' అనే కార్యక్రమంలో చంద్రబాబు ప్రకటించారు.

**అమలైంది ఇలా..**

నిరుపేద, మధ్యతరగతికి చెందిన కొత్త దంపతులు జీవితంలో స్థిర పడేందుకు వీలుగా అప్పటి టిడిపి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. ఈ మేరకు ఎస్‌సి వధువుకు రూ.40 వేలు, కులాంతర వివాహం చేసుకున్న వారికి రూ.75 వేలు, గిరిజన వధువుకు రూ.50 వేలు, కులాంతర వివాహం చేసుకుంటే రూ.75 వేలు, బిసి వధువుకు రూ.35 వేలు, కులాంతర వివాహం చేసుకుంటే రూ.50 వేలు, మైనారిటీ వధువుకు రూ.రూ.50 వేలు, దివ్యాంగులకు రూ.లక్ష కార్మికుల పిల్లలకు రూ.20 వేలు చొప్పున కొందరికి అందజేసింది.

**దరఖాస్తులు స్వీకరించి వదిలేశారు**

ఈ పథకాన్ని మరింత విస్తృత పరుస్తామని గత వైసిపి సర్కారు అట్టహాసంగా ప్రకటించింది. కానీ ఒక్కరికి ఆ కానుక ఇచ్చిన దాఖలాలు లేవు. టిడిపి ప్రభుత్వ పాలనలో చేసుకున్న దరఖాస్తుల్లో కొంతమందికి సాయమందించి చేతులు దులుపుకొన్నారు తప్ప కొత్తగా ప్రకటించిన పథకం ప్రకారం పెళ్లి కానుక ఏ ఒక్కరికీ దక్కలేదు. మొదట్లో రెండేళ్ల పాటు దరఖాస్తులకే పరిమితమవ్వగా మూడో సంవత్సరం నుంచి దరఖాస్తుల స్వీకరణను నిలిపివేసింది. అప్పటికే వేలాది దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి.

**చంద్రన్న పెళ్లికానుక పేరుతో...**

2018 ఏప్రిల్ 20వ తేదీన చంద్రన్న పెళ్లికానుక పేరుతో కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. అదే ఏడాది ఏప్రిల్ 20 తర్వాత నుంచి జిల్లాలో 21,603 మంది రిజిస్ట్రేషన్ చేయించుకుని దరఖాస్తు చేసుకున్నారు. అప్పటి వరకు 10,070 మందికి రూ.33 కోట్లు మంజూరయ్యాయి. 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత నుంచి ఈ సాయం విడుదల నిలిచిపోయింది. 2019 ఫిబ్రవరి నుంచి 2021 సెప్టెంబర్ వరకూ రిజిస్ట్రేషన్ చేయించుకున్న 11,533 మందికి ప్రోత్సాహకం అందాల్సి ఉంది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్ పెళ్లికానుక ప్రోత్సాహకం-2ను 2020 ఏప్రిల్ నుంచి అమలు చేసే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఆర్థిక సాయాన్ని గతం కన్నా భారీగా పెంచి అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. ఎస్‌సి సామాజిక వర్గానికి రూ.లక్ష, కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20 లక్షలు, బిసిలకు రూ.50 వేలు, కులాంతర వివాహం చేసుకుంటే రూ.75 వేలు, ఎస్‌టిలకు రూ.లక్ష, కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20 లక్షలు, మైనారిటీలకు రూ.లక్ష, దివ్యాంగులకు రూ.1.50 లక్షలు, కార్మికుల పిల్లలకు రూ.లక్ష చొప్పున అందజేసేలా మార్గదర్శకాలు జారీ చేసింది. ఆర్భాటంగా ప్రకటించినప్పటికీ 2020 సెప్టెంబరు నుంచి పెళ్లి కానుక దరఖాస్తులను తీసుకోవడం నిలిపివేశారు. ఈ నేపథ్యంలో పెళ్లి కానుక పథకం అమలు కోసం వేలాది మంది పెళ్లి చేసుకున్న వారు ఎదురు చూస్తున్నారు. దళిత, బడుగు, మైనార్టీల లబ్ధిదారుల ప్రయోజనార్థం ఈ పథకం అమలు చేయాలని కూటమి సర్కారును పలువురు కోరుతున్నారు.

మహాసభలో మాట్లాడుతున్న కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం రాజశేఖర్

## రైతు వ్యతిరేక విధానాలపై పోరాటమే శరణ్యం

ప్రజాశక్తి - తాళ్లరేవు
వ్యవసాయ రంగాన్ని నాశనం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు సాగించాలని ఎపి కౌలు రైతు సంఘం నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం ఎపి కౌలు రైతు సంఘం మండల మహాసభ స్థానిక ప్రజాసంఘాల భవనంలో అనిశెట్టి రాంబాబు అధ్యక్షతన జరిగింది. తొలుత సీనియర్ సభ్యుడు గుత్తుల సూర్యనారాయణ కౌలు రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ అనంతరం మూడేళ్ల కాలంలో చేపట్టిన పోరాటాలు, విజయాలపై కార్యదర్శి చల్లా సంతోష్‌కుమార్ మహాసభలో నివేదికను ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో ఎపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోర్ల రాజశేఖర్, వల్లు రాజబాబు మాట్లాడారు. మూడేళ్ల కాలంలో సాగునీరు, ధాన్యం బకాయి బిల్లులు, అన్నదాత సుఖీభవ సమస్యలపై అనేక పోరాటాలు చేపట్టి విజయాలు సాధించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన చట్టాన్ని తీసుకొస్తామని చెప్పి 14 నెలలు గడిచిన చట్టం తీసుకురాలేదన్నారు. తక్షణమే కౌలు రైతులకు కొత్త చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు కౌలు రైతులు చేస్తున్న పోరాటానికి వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం మూడేళ్ల భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించారు.

**మండల కమిటీ ఎన్నిక**

ఎపి కౌలు రైతు సంఘం మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండల అధ్యక్షులుగా పి.ఈశ్వరరావు, కార్యదర్శిగా సిహెచ్.సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులుగా మేడిశెట్టి శ్రీనివాస్, దడాల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులు అనిశెట్టి రాంబాబు, కన్నీడి లక్ష్మణరావు, ట్రెజరర్‌గా డి.కృష్ణ, సభ్యులుగా పి.నాగేశ్వరరావు, ఎం.భద్రం, కడలి రాము, పిల్లి నాని, వసమాది వెంకటరమణ ఎన్నికయ్యారు. ఈ మహాసభలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన కౌలు రైతులు పాల్గొన్నారు.

# ఎగిసిపడుతున్న సముద్ర కెరటాలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి
ఉప్పాడ సముద్రం గడచిన 15 రోజుల్లో మూడుసార్లు సముద్రం ఎగిసిపడింది. దీంతో అలల తాకిడికి ఉప్పాడ బీచ్ రోడ్డు ధ్వంసం అవుతోంది. ఉప్పాడ నుంచి కాకినాడ ప్రయాణం చేయాలంటే ప్రాణాలను అరచేతుల పెట్టుకుని ప్రయాణం చేయవలసి వస్తుంది. గత రెండుసార్లు సముద్రుడు ఉగ్రరూపానికి మాయాపట్నం, సూరాడ పేట ప్రాంతాల్లో నివసిస్తున్న మత్స్యకార ఇల్లు సముద్రంలో కలిసిపోయాయి. కాకినాడ ఉప్పాడ బీచ్ రోడ్డు ధ్వంసం అయింది. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సముద్రపు అలలు ఉగ్రరూపాన్ని చూపించాయి. బీచ్ రోడ్డులో ప్రయాణం చేసే పలు వాహనదారుల మీద విరుచుకుపడ్డాయి. ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురయ్యారు. కొత్తపట్నం వద్ద ఊహించని రీతిలో సముద్రం ఉప్పొంగుతుంది. దీంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఇదిలావుంటే సముద్రంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఏ సమయంలో ఎటువంటి ఉపద్రవాన్ని ఎదురౌతుందనే ఆందోళన చూపరుల్లో నెలకుంది.

కెరటాల మధ్య రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు

## ఆటో కార్మికులకు బియ్యం పంపిణీ

ప్రజాశక్తి - కిర్లంపూడి
జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులకు ఆదివారం జగపతినగరం గ్రామంలో బియ్యం పంపిణీ చేశారు. స్త్రీ శక్తి పథకంతో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఒక్కో కార్మికునికి 25 కేజీల బియ్యం చొప్పున టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి సొసైటీ ఛైర్మన్ కుర్ల చినబాబు, టిడిపి నాయకులు తూము కుమార్, ఆళ్ల శ్రీమన్నారాయణ, మద్దాల మణికంఠ స్వామి, కాళ్ళ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బియ్యాన్ని పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

## పెన్షన్ల తొలగింపుపై వైసిపి విష ప్రచారం

ప్రజాశక్తి - పిఠాపురం
పెన్షన్లు తొలగింపుపై వైసిపి నేతలు విష ప్రచారం చేస్తున్నారని మాజీ ఎంఎల్ఎ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్‌విఎస్ఎన్.వర్మ అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో వైసిపి కార్యకర్తలు తప్పుడు పత్రాలు పెట్టి వికలాంగ పింఛన్లు తీసుకోవడం జరిగిందని, అనర్హులను గుర్తించేందుకు కూటమి ప్రభుత్వం సహజంగానే సదరం సర్టిఫికెట్స్ పరిశీలిస్తుందని తెలిపారు. శవ రాజకీయాలు చేసే వైసిపికి తప్పుడు ప్రచారం చేయడం పెద్ద కష్టమైనది ఏమీ కాదన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఏడాదికి రూ.1942 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని, మహిళలను ఆర్థికంగా నిలబెట్టాలనే లక్ష్యంతోనే ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు సకుమళ్ళ గంగాధర్‌రావు, పట్టణ అధ్యక్షులు బొజ్జా సతీష్, ఏలేరు నీటి సంఘం డిసి ఛైర్మన్ సోము సత్యనారాయణ, ఎఎంసి వైస్ ఛైర్మన్ గాది రాజుబాబు, నాయకులు కొండేపూడి సూర్యప్రకాష్, కోరుప్రోలు శ్రీను, పిల్లి చిన్న, సురవరపు సుబ్బారావు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ వర్మ

## పవన్ సమాజ సేవ ప్రశంసనీయం

ప్రజాశక్తి - కాజులూరు
డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సేవలు ప్రశంసనీయమని కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం కాజులూరులో పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు అన్యం శ్రీరామ్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి సుభాష్ ప్రారంభించి మాట్లాడారు. సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతోనే పవన్ జనసేన పార్టీను స్థాపించి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సిఎంగా తనదైన శైలిలో ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. సమాజాన్ని జాగృతం చేసే కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఎఎంసి ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, నాయకులు గంధం పళ్ళం రాజు, యాళ్ళ కృష్ణారావు, డేగల సతీష్, దుగ్గిన బాబ్జి, సతీష్, యాళ్ళ వెంకటరమణ, కోట తాతబ్బాయి, బండ నాయుడు పాల్గొన్నారు.

డోనర్‌కు సర్టిఫికెట్ ఇస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

## క్రమశిక్షణతో అభ్యసిస్తే విజయం ఖాయం

ప్రజాశక్తి - పెద్దాపురం
విద్య పట్ల శ్రద్ధాశక్తులు కలిగి క్రమశిక్షణతో అభ్యాసనం సాగిస్తే విజయం సొంతం చేసుకోవచ్చని తిరుపతి సెంటినరీ సెయింట్ జాన్ సంఘ కాపరి అంబటి మోజెష్‌రాజు అన్నారు. ఆదివారం మండలంలోని తిరుపతి గ్రామానికి చెందిన మాసా చంద్రరావు, నూకరత్నం దంపతుల కుమార్తె మాసా యామిని సౌమ్యశ్రీ నీట్ ఫలితాల్లో విజయం సాధించి ఎంబిబిఎస్ సీటు కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఆ విజేతను స్థానిక జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సత్యానందం, జై భీమ్ యూత్ సభ్యులు, సైంటి జాన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.


విజేత యామినిని సత్కరిస్తున్న నిర్వాహకులు

## వ్రత పురోహితుని కుమారుని విరాళం

ప్రజాశక్తి - శంఖవరం
అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో నిర్వహించే అన్నదాన, గో సంరక్షణ ట్రస్టుకు దేవాలయంలో పనిచేసే ఒక పురోహితుని కుమారుడు రూ.2.50 లక్షల విరాళాన్ని అందజేశారు. ఆదివారం పురోహితుల సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు కర్రి నాని తన కుమారుడు సత్యగౌరీ కొత్తగా కొలువు వచ్చిన సందర్భంలో అన్నదాన పథకానికి రూ.లక్ష, గోసంరక్షణ పథకానికి రూ.1.50 లక్షల విరాళం చెక్కును ఛైర్మన్ ఐవి.రోహిత్‌కి అందజేశారు.


రోహిత్‌కు చెక్కును అందిస్తున్న దాతలు

## సమాజ సేవలో భాగస్వామ్యం అవసరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం
ఉద్యోగ విరమణ అనంతరం తాము పని చేసిన సంస్థకు, సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా రీజినల్ కార్యదర్శి పి.సత్యానందం సూచించారు. ఏలేశ్వరం ఆర్‌టిసి డిపోలో కండక్టర్‌గా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన నాగులపల్లి వెంకటరావును ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఏదో ఒక రోజు ఉద్యోగ విరమణ తప్పదన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం తాము పని చేసిన సంస్థకు తమ సూచనలు సలహాలను అందించాలని కోరారు. 37 ఏళ్ల సర్వీసులో వెంకటరావు ఏ ఒక్క రిమార్కు లేకుండా విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జివి.సత్యనారాయణ, ఆఫీస్ ఇన్‌ఛార్జ్ జివి.రామారావు, ట్రాఫిక్ ఇన్‌ఛార్జ్ కె.రుక్మిణిదేవి, ఎన్ఎంయు కార్యదర్శి కె.త్రిమూర్తులు, యునైటెడ్ వర్కర్స్ నాయకులు ఎన్‌పి.రావు, కె.మాణిక్యం, ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్షులు బిఎన్.బాబు, తదితరులు పాల్గొన్నారు.

వెంకటరావు దంపతులను సత్కరిస్తున్న సత్యానందం

## సైక్లింగ్‌తో శారీరక వ్యాయామం

ప్రజాశక్తి - యంత్రాంగం
**జగ్గంపేట** శారీరక వ్యాయామం కోసం సైక్లింగ్ చేయాలని ఎస్ఐ రఘునాథరావు సూచించారు. ఆదివారం స్థానిక హైస్కూల్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు సిబ్బందితో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైక్లింగ్ అత్యంత ఉపయోగకరమన్నారు. ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. **పిఠాపురం** స్థానిక పాదగయ సెంటర్ పోలీస్ అవుట్ పోస్టు వద్ద సైకిల్ ర్యాలీని సిఐ జి.శ్రీనివాసు ప్రారంభించారు. అక్కడ నుంచి ఉప్పాడ బస్‌స్టాండ్ సెంటర్, కోటగుమ్మం, చర్చ్ సెంటర్ మీదుగా తిరిగి అవుట్‌పోస్ట్ ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆరోగ్య అవగాహనతో పాటు, ప్రజల్లో శారీరక దృఢత్వం ప్రాధాన్యత కోసం ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మణికుమార్, జాన్ బాషా, రామకష్ణ, వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు. **శంఖవరం** స్థానిక ఎస్ఐ హరిబాబు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ మెయిన్‌రోడ్డు మీదుగా సాగింది. తిరిగి స్టేషన్ వరకూ ఈ ర్యాలీ కొనసాగింది. **పెద్దాపురం** పట్టణంలో ఎస్ఐ వి.మౌనిక ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మెయిన్ రోడ్, మున్సిపల్ సెంటర్ మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ వివి.నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దాపురంలో సైకిల్ తొక్కుతున్న ఎస్ఐ మౌనిక

## వైఎస్ఆర్ వర్ధంతిని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు
ఈ నెల 2వ తేదీన వైఎస్ఆర్ వర్ధంతిని నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించాని నియోజకవర్గ వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కోరారు. ఆదివారం ప్రత్తిపాడుకు చెందిన న్యాయవాదులు చెలంకూరి రామకృష్ణ, లింగంపల్లి శివకుమార్ కిర్లంపూడిలో గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2వ తేదీన జరిగే వైఎస్ఆర్ వర్ధంతిని ఆయా గ్రామాలు, మండల కేంద్రాల్లో వైఎస్ఆర్ విగ్రహాల వద్ద ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

గిరిబాబును కలిసిన న్యాయవాదులు

### కార్టూన్ 'నిజం'




## సముద్ర తీరంలో ఆదిత్య పరిశుభ్రతా కార్యక్రమం

ప్రజాశక్తి - కాకినాడ
స్థానిక ఆదిత్య డిగ్రీ, పిజి కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్‌టిఆర్ బీచ్‌లో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. జలచరాలకు ఇబ్బంది కలిగించే ప్లాస్టిక్ స్పూన్‌లను, వలముక్కలను, ప్లాస్టిక్ వ్యర్థాలను, గాజు బాటిల్లను సేకరించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పర్యావరణను కాపాడుకోవాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పర్యాటకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒలు టి.తేజేశ్వరరావు, డి.అశ్విని పాల్గొన్నారు.

బీచ్‌లో ఆదిత్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

## 7న మరిడమ్మ ఆలయ తలుపుల మూసివేత

ప్రజాశక్తి - పెద్దాపురం
ఈ నెల 7వ తేదీన చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 12:30 గంటలకు మరిడమ్మ ఆలయ తలుపులు మూసివేస్తామని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంప్రోక్షణ అనంతరం 8వ తేదీ ఉదయం 8 గంటలకు ఆలయ ద్వారం తెరుస్తారన్నారు. ఆదివారం నిర్వహించాల్సిన అన్నదానం కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. కావున యాత్రికులు గమనించాలని ఆమె కోరారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

## అప్పన్నపాలెం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - జగ్గంపేట
మండలంలోని మామిడాడ నుంచి ఏలేశ్వరం మండలం అప్పన్నపాలెం వెళ్ళే రోడ్డు నిర్మాణానికి ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టిందన్నారు. మూడు కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్డును రూ.1.20 కోట్లతో నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, జీను మణిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రేఖ బుల్లిరాజు, మండపాక అప్పన్న దొర, గల్లా శ్రీను, వేగి రామకృష్ణ, పంచాయతీరాజ్ డిఇ గంగాధర్ పాల్గొన్నారు.

## మరిడమ్మ ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం
స్థానిక మరిడమ్మ ఆలయంలో ఆదివారం అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె. విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఆదివారం దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న యాత్రికులకు బయోమెట్రిక్ సౌకర్యాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు ఐవి.ప్రసాద్‌శర్మ, ఆసాధులు రాయి నాని, రామచంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## పురాతన నాణేల ప్రదర్శన

ప్రజాశక్తి - కాకినాడ రూరల్
స్థానిక బోటు క్లబ్ ఉద్యానవన గ్రంథాలయం వద్ద వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో వద్దిపర్తి రాజేశ్వరరావు సహకారంతో పురాతన నాణేలు, వివిధ దేశాల కరెన్సీ నోట్ల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా నాణేల సేకరణకర్త రాజేశ్వరి మాట్లాడుతూ భారతదేశంలో 18,19 శతాబ్దంలో చలామణిలో ఉన్న వెండి నాణాలు, దమ్మిడీలు, చిల్లు కానులు, రాగి నాణేలు, అర్ధనాలు, అణాలు, బేడలు, పావలా నాణాలను ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. 72 దేశాలకు చెందిన నాణేలను సేకరించినట్లు తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జిఎం ప్రసాద్‌నాయుడు మాట్లాడుతూ పురాతన నాణేలు, వివిధ దేశాల కరెన్సీ నోట్ల ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా నాణేల సేకరణ కర్త వటపర్తి రాజేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్ చింతపల్లి సుబ్బారావు, పసుమర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

నాణేలను తిలకిస్తున్న స్థానికులు

# నేరాలు ఘోరాలు

## చెట్లను నరికిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

గోర్స గ్రామంలోని సీతారామస్వామి దేవాలయ భూముల్లో చెట్లను నరికించిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ భూముల్లో ఎటువంటి వ్యవసాయ పనులు చేపట్టవద్దని కోర్టు స్టే ఆర్డర్ ఉన్నా పలువురు వ్యవసాయ పనులను చేపట్టడమే కాకుండా గట్లపై చెట్లను ఆదివారం నరికివేశారు. దీంతో సర్పంచ్ రొంగల వీరబాబు గ్రామస్తులతో కలిసి చెట్లను నరికివేసిన వారిపై తహశీల్దార్ చిన్నారావుకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే తహశీల్దార్ ఆదేశాలతో విఆర్ఓ కిషోర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.వెంకటేష్ తెలిపారు.

## పేకాడుతున్న వ్యక్తుల అరెస్ట్

ప్రజాశక్తి - మండపేట

మండపేటలో పేకాట ఆడుతున్న కొంతమంది వ్యక్తులను శనివారం రాత్రి అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు మండపేట టౌన్ సిఐ సురేష్ తెలిపారు. ఆదివారం ఆయన తెలిపిన వివరాలు ప్రకారం గత నెల 30న రాత్రి సమయంలో పట్టణంలో కొండపల్లి వారి వీధిలో కొంతమంది వ్యక్తులు పేకా ట ఆడుతున్నట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. అక్కడికి వెళ్లగా 10 మంది వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబ డ్డారన్నా రు. వారి వద్ద నుంచి రూ 66,500, 104 పేకలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదుచేసినట్లు సిఐ తెలిపారు.

## హత్యాయత్నంపై కేసు నమోదు

ప్రజాశక్తి - రావులపాలెం

వ్యక్తిపై హత్యాయత్నం చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సిఐ శేఖర్‌బాబు ఆదివారం తెలిపారు. వివ రాలు ఇవి.. మండల పరిధి రావులపాడు గ్రామానికి చెందిన మానేపల్లి సురేష్ పాతకక్షల నేపథ్యంలో గత నెల 30న రాత్రి అదే గ్రామానికి చెందిన బద్దే రాజుపై దాడి చేశాడు. ఈ ఘట నలో రాజుకు తీవ్రగాయాలయ్యాయి. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రాజు రాజమహేంద్రవరం ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దీనిపై రాజమహేంద్రవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజు ఆదివారం ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంటి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ప్రజాశక్తి - సీతానగరం

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆదివారం రోడ్డు ప్రమాదంలో సీతానగరం మండలం బొబ్బిల్లంక గ్రామానికి చెందిన ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. బొబ్బిల్లంకకు చెందిన మర్రెడ్డి ఫణీంద్ర కుమార్ (32), పోలిన ప్రమోద్ కృష్ణ మారేడుమిల్లి నుంచి బైక్‌పై వస్తున్నారు. దేవరపల్లి సమీపంలోకి రాగానే వారి బైక్ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి, గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు గొల్లవిల్లిలో ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సం దర్భంగా ఈ నెల 1న సోమవారం గొల్లవిల్లి నిమ్మకాయల చినరాజప్ప కళ్యాణ మండపం లో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహి స్తున్న ట్టు ఆదివారం జనసేన నాయకులు తెలిపారు. వారు మాట్లాడుతూ కీశే నల్లా ఇంద్రాణి మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో అమలా పురం మెడ్ యునైటెడ్ ఆసుపత్రి వైద్యనిపుణులు శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరంలో ఉచిత క్యాన్సర్ పరీక్షలు, పలు రకాల గుండె, పొట్ట సంబంధిత పరీక్షలు చేస్తారని అన్నారు. సర్వేకల్, నోరు, ప్రోస్టేట్, మెమోగ్రఫీ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారన్నారు. ఇసిజి, అల్ట్రాసౌండ్ స్కాన్, 2డి ఇకో పరీక్షలు వైద్యుల సలహాలు మేరకు, డిజిటల్ ఎక్స్ రే, క్రియోటినిన్, కిడ్నీ, లివర్ పరీక్షలు కూడా ఉచితంగా చేస్తారన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఆక్వా అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా కల్చర్ అభి వృద్ధి కమిటీ డైరెక్టర్‌గా భీమనపల్లికి చెందిన జడ్‌పిటిసి మాజీ సభ్యుడు, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. ఆయన సతీమణి దేశంశెట్టి నాగరత్నకుమారి ప్రస్తుతం భీమనపల్లి ఎంపిటిసి సభ్యురాలుగా ఉన్నారు. ఈ మేరకు ఆదివారం టిడిపి అధి ష్టానం నుంచి వచ్చిన నియామక పత్రాలు లక్ష్మీనారాయణ అందుకున్నారు. గత 30 ఏళ్లకు పైగా టిడిపికి సేవలం దిస్తున్న లక్ష్మీ నారాయణకు పదవి లభించడంపై పార్టీ శ్రేణు లు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. పదవి చేపట్టిన లక్ష్మీనారా యణను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరావు, ఎంపీ గంటి హరీష్ మాదుర్, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, సహకార సొసైటీ అధ్యక్షుడు ఆకేటి పెద్ద, కూటమి నాయకులు అభినందించారు.

## సూర్యచంద్రరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - అమలాపురం

కాపు ఉద్యమ నేత నల్లా సూర్య చంద్రరావు 13వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలు వురు ఆదివారం ఘన నివాళులు అర్పించారు. అమలాపురంలో ఉన్న సూర్యచంద్రరావు విగ్రహానికి ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నల్లా విష్ణుమూర్తి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

### జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన, నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతోందని, పాఠశాలల్లో అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు తెలిపారు. గతేడాదితో పోలిస్తే జిల్లావ్యాప్తంగా అడ్మిషన్ల సంఖ్య పెరిగింది. స్టూడెంట్ కిట్స్ పంపిణీ ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో రోజురోజుకూ భరోసా పెరుగుతుందన్నారు. ఇంకా పలు అంశాలను ఆయన ప్రజాశక్తి ముఖాముఖిలో పంచుకున్నారు.

**పాఠశాలల్లో ఏయే వసతులు కల్పిస్తున్నారు**

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు అవసరమైన వసతులన్నీ సమకూరుస్తున్నాము. మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, ఆట వస్తువులు, సైకిల్ షెడ్లు, తాగునీరు, బెంచీలు, గ్రీన్ బోర్డులు, ఫ్లోరింగ్ టైల్స్, మొక్కలు ఏర్పాటు చేశాము. ప్రతి పాఠశాలకూ స్మార్ట్ టివి సమకూరుస్తున్నారు. పాఠశాల విద్యా కమిటీలు భవిష్యత్తులో పిల్లలు బాధ్యతగా మెలిగేందుకు వారిని భాగస్వామ్యం చేసేలా కమిటీలు వేయడం జరిగింది. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల భారం భరించలేక జిల్లావ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సర్కారు బడుల్లో చేరుతున్నారు.

**విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ చేశారా..**

జిల్లాలో వివిధ యాజమాన్యాల పరిధిలో 1,575 పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలు 956, ఎయిడెడ్ 20 పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో సుమారు 2,46,748 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కావల్సిన పాఠ్య పుస్తకాలు, నోటుపుస్తకాలను ఇప్పటికే పంపిణీ చేశాము. అవసరమైన నోటు పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. యూనిఫామ్, బ్యాగ్స్, బెల్ట్‌లు, షూస్ అందజేశాము. జిల్లావ్యాప్తంగా విద్యార్థులందరికీ పంపిణీ కూడా పూర్తి చేశారు.

**పాఠశాలల్లో పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు వస్తున్నాయి.**

ఈ కిట్లలో మూడు జతల యూనిఫామ్స్, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, ఒక సెట్ పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్ వంటివి ఉంటాయి. అధికారులు విధిగా పాఠశాలలకు వెళ్లి పర్యవేక్షించాల్సిందే. అక్కడ లోటుపాట్లను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలి. జాబ్ చార్టు ప్రకారం పాఠశాలలు తనిఖీ చేసి ఉన్నతాధికారులకు నివేదించాలి. ఇప్పటికే జిల్లా, ఉప, మండల విద్యాశాఖాధికారులు, సెక్టోరియల్ అధికారులు తప్పక

పర్యవేక్షించాలని ఆదేశించాం. నిర్లక్ష్యం చేసిన వారిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటాం.

**పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను ఎలా సిద్ధం చేస్తున్నారు.**

పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందు ఇప్పటికే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశాము. ఈ మేరకు విద్యార్థుల సామర్థ్యాలను ఉపాధ్యాయులు గుర్తించటంతో పాటు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. స్కూలు పనిగంటలు అనంతరం విద్యార్థులందరికీ అదనపు తరగతులు సాయంత్రం 5.30 గంటల వరకూ నిర్వహిస్తున్నాము. వారాంతపు పరీక్షలు నిర్వహిస్తున్నాము.

# యానాం వార్తలు

అభిమానులకు కండువా వేస్తున్న తోట రాజు

## స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధం: తోట రాజు

ప్రజాశక్తి - యానాం

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రముఖ వ్యాపారవేత్త తోటరాజు వెల్లడించారు. ఆదివారం స్థానిక ఫెర్రీరోడ్డులో గాజుల గార్డెన్‌లో 'ఊరికోసం నేను' అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఒఎన్‌జిసి పైప్‌లైన్ లీక్ ప్రమాదంతో తీరప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిందని అన్నారు. దీనిపై ఎల్‌జి కైలాషనాథన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గపరిధిలో అనేక సమస్యలు అపరిష్కతంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి తాను కృషి చేస్తానని అన్నారు. అందుకోసం స్వతంత్ర అభ్యర్థిగానైనా, ఏదో ఒక పార్టీ అవకాశం ఇస్తే పోటీ చేస్తానని అన్నారు.

## ప్రశాంతంగా డిటి నియామక పరీక్ష

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖలో 30 డిప్యూటీ తహశీల్దారు పోస్టుల భర్తీకి ఆదివారం రెండు విడతల్లో పరీక్షలు నిర్వహించారు. మొత్తం ఆరు పరీక్షా కేంద్రాలలో 1953 మంది అభ్యర్థులు హాజరుకావాల్సివుండగా 1547 మంది హాజరయ్యారు. 406 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. రాతపరీక్షకు 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన ఇద్దరు అభ్యర్థులను సిబ్బంది పరీక్షహాలులోకి అనుమతించలేదు. తాము హైదరాబాద్ నుంచి బస్సులో వచ్చామని దీంతో ఆలస్యం అయిందని తెలిపినప్పటికి వారు అనుమతించకపోవడంతో అభ్యర్థులు నిరాశతో వెనుదిరిగారు.

## మహిళ ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్

ప్రజాశక్తి - యానాం

ఎదుర్లంక - యానాం జిఎంసి బాలయోగి వారధిపై నుంచి గోదావరిలోకి దూక బోయిన యానాం గోపాల్ నగర్‌కు చెందిన ఓ మహిళను సినీ పక్కీలో స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ కాపాడారు. మోటార్ సైకిల్‌పై అటుగా వెళ్తున్న స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ నాగరాజు గోదవరిలో దూకుతున్న మహిళ చెయ్యి పట్టుకున్నారు. అటుగా వెళ్తున్న మరో నలుగురు సాయంతో ఆ మహిళను రక్షించారు. భార్యా, భర్తల మధ్య వివాదమే ఆ మహిళ ఆత్మహత్యకు కారణంగా గుర్తించి, పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి బంధువులకు అప్పగించారు. మహిళ ప్రాణాలను కాపాడిన నాగరాజును పలువురు అభినందించారు.

## చల్లా సేవలు అమూల్యం

ప్రజాశక్తి- సామర్లకోట

స్థానిక భారత ఆహార సంస్థ గోదాముల కార్మిక సంఘం నాయకుడు చల్లా వీరవెంకట ప్రభాకరరావు సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. శనివారం మండలంలోని హుస్సేన్‌పురంకు చెందిన ప్రభాకరరావు పదవీవిరమణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకరరావు దంపతులను దుస్సలువాలు పూలమాలలతో సత్కరించారు. గ్రామ టిడిపి అధ్యక్షులు చల్లా బుజ్జి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎఫ్‌సిఐ

ప్రభాకరరావు దంపతులను సత్కరిస్తున్న నిర్వాహకులు

డివిజనల్ మేనేజర్ ఎ.రెడ్డిశేఖర్, క్వాలిటీ కంట్రోల్ ఎజిఎం కె.అమూల్య, డిపో మేనేజర్ హరిలాల్ రాథోడ్, యూనియన్ నాయకులు సత్యశివ, శివ పాల్గొని మాట్లాడారు. ప్రభాకరరావు ఎఫ్‌సిఐలో అందించిన సేవలతోపాటు, కార్మికుల హక్కుల కోసం చేసిన పోరాటాలను పలువురు అభినందించారు.

రెవెన్యూ కార్యాలయం ఎదుట నిలిచిపోయిన బురదనీరు

## బురద నీటి గుంటలతో ఇబ్బందులు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ఎదురుగా కొంతకాలంగా ఉన్న నీటి గుంటలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ కార్యాలయ సముదాయంలోనే సబ్ ట్రెజరీ, సబ్ రిజిస్ట్రార్, గృహ నిర్మాణ శాఖ, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్, వ్యవసాయ శాఖ, ఉపాధి హామీ చట్టం, స్త్రీ శక్తి, ఐసిడిఎస్ కార్యాలయాలు ఉన్నాయి. ఆయా కార్యాలయాల సముదాయం ఎదురుగా బురద గుంటలు ఉండటంతో అధికారులు, సిబ్బంది, ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కుంటలు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సర్వీసు రోడ్డులో నిలిచిపోయిన నీరు

## మురుగునీరు పోయే మార్గమేదీ..?

ప్రజాశక్తి - జగ్గంపేట

హైవే సర్వీస్ రోడ్డులో మురుగునీరు వెళ్ళే మార్గం లేకపోవడంతో రహదారిపై నిలిచిపోతుంది. జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు వెంబడి డ్రెయినేజీ ఉంది. ఐతే విద్యుత్ సబ్ స్టేషన్ పక్కన డ్రెయినేజీ మూసుకుపోవడంతో ఎగువ నుంచి వచ్చే నీరు వెళ్ళే మార్గం లేక రోడ్డుపైనే ప్రవహిస్తుంది. దీంతో విద్యుత్ శాఖ ఉద్యోగులు, కార్యాలయానికి వెళ్ళేవారు ఇబ్బందులకు గురవుతున్నారు. మెయింటినెన్స్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే ఈ పరిస్థితి దాపురించిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా హైవే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## నిమజ్జనంలో పాటించాల్సిన నిబంధనలు

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా ఎస్పి బివి.కృష్ణా రావు ఆదేశాల మేరకు అమలాపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ వినాయక చవతి సం దర్భంగా గణేష్ మండపాల వద్ద భద్రత చర్యలు, నిమజ్జన సమయం లో పాటించ వల సిన నిబంధనలపై పలు సూచనలు చేశారు. ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వర్షాలు, వరదలు కారణంగా చెరు వులు, గోదావరి నది ప్రవహాలు ఎక్కువగా ఉన్నందున నిమజ్జన సమ యంలో యాత్రి కులు జారి పడే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిమ జ్జన ప్రదేశాలలో ప్రభుత్వ అధికారుల సూచ నలు విధిగా పాటించాని, నిమజ్జన ప్రదే శాలకు చిన్నపిల్లలు, మహిళలు తీసుకు రాకుం డా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# పోరాటాల ఫలితమే జిఒ 116

- అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి
- మినీ వర్కర్ల ఆధ్వర్యంలో అభినందన సభ

ప్రజాశక్తి - అమలాపురం

సిఐటియు ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితమే ప్రభుత్వం జిఒ 116 విడుదల చేసిందని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనీ మినీవర్కర్ల అందరినీ మెయిన్ వర్కర్లుగా మారుస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జిఒ 116 ఇవ్వ డం పట్ల మినీ వర్కర్లు హర్షం వ్యక్తంచేశారు. ఈ సంద ర్భంగా అమలాపురం సిఐటియు కార్యాలయంలో ఆదివారం మినీవర్కర్ల అభినందన సభ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి.వెంకటలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి మాట్లా డుతూ 2023లో 42 రోజులు సమ్మెలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడం కోసం అనేక పోరా టాలు చేశామని అన్నారు. ఆ పోరాటాల ఫలితమే ఈ ప్రభుత్వం జిఒ విడుదల చేసిందని అన్నారు. 2012 -13 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా వేసిన మినీ వర్కర్ పోస్టులను దాదాపు

అభినందన సభలో మాట్లాడుతున్న కె.కృష్ణవేణి

12 సంవత్సరాలు హెల్పర్ లేకుండా అంగన్‌వాడీ సెంటర్ నడపడం ఇబ్బంది అయ్యేదని అన్నారు. అయినా తట్టుకుని వర్క్ చేశామని పైగా ఆన్లైన్ వర్క్ వచ్చిన తర్వాత ప్రీస్కూలు కుంటుబడి ఆన్లైన్ వర్క్‌కి సమయం అంతా సరిపోయేదన్నారు. అనేక ఇబ్బం దులు పడ్డామని సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని ఇప్పటికే ప్రభుత్వం స్పందించి జిఒ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిఒ అమలు చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మినీ వర్కర్స్ యూనియన్ నాయకులు జై భీమ్ కళ్యాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కె.సుజాత ముమ్ముడివరం, రాజోలు, అమలాపురం, రామచంద్రపురం, కొత్తపేట, పి.గన్నవరం ప్రాజెక్టు నుంచి మినీ వర్కర్లు పాల్గొన్నారు.

## ముగిసిన తెలుగు వెలుగులు

ప్రజాశక్తి- ఐ.పోలవరం

వ్యవహారిక భాష ఉద్యమ పితా మహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వ రరావు ఆధ్వర్యంలో ఆగస్టు 29వ తేదీ నుంచి ఆరుద్ర జయంతి గత నెల 31వ తేదీ వరకు ఐ.పోలవరంలో తెలుగు వెలుగుల కార్యక్ర మం నిర్వహించారు. ఆదివారం ఈ కార్యక్ర మం ముగిసింది. విద్యార్థులకు కూచిపూడి నృత్యప్రదర్శనలు, కవి సమ్మేళనం, గాన విభా వరి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వీరికి జ్ఞాపికలను బహూకరించారు. పలు వురు కవులు, కళాకారులను ఘనంగా సన్మానించారు. తెలుగు భాషను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రతి సత్తి బాబు, ఉంగరాల వెంకటేశ్వరరావు, విత్తనాల వరప్రసాదరావు, ఏఎస్ఎన్ మూర్తి, జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కపిలేశ్వరపురంలో అన్నదానం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక తూర్పుపేట రామాల యం వద్ద ఆదివారం గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్య ంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్య వేక్షించారు. యాత్రికులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో డ్రోన్లను వినియోగించాలి : మంత్రి

ప్రజాశక్తి - రామచంద్రపురం

వ్యవసాయ రంగంలో రైతులు డ్రోన్లు వినియోగించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశె ట్టి సుభాష్ అన్నారు. డ్రోన్ల వినియోగం అన్ని విధాల రైతుకు శ్రేయ స్కరమని పెట్టుబ డిని గణనీయంగా తగ్గించేం దుకు ఈ సాంకేతికత ఉపయోగపడు పడుతుందని ఆదివారం స్థానిక మండల పరిధిలోని ద్రాక్షారామంలో వ్యవసాయ యాంత్రీ కరణలో భాగంగా రామచంద్రపురం, కె.గంగవరం మం డలాల రైతులకు వ్యవసాయ యాం త్రీకరణ కిసాన్ డ్రోన్ పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొత్తం 7 డ్రోన్లను ఏడు రైతు గ్రూపులకు రూ.68.60 లక్షల విలు వైన డ్రోన్లను పంపిణీ చేశారు .వీటిలో రూ.54.88 లక్షలను ప్రభుత్వం సబ్సిడీగా అందించిందని అన్నారు. ఈ మొత్తం వ్యయంలో రూ.13.72 లక్షలు రైతు వాటాగా చెల్లించారన్నారు. ఇప్పటికే డ్రోన్ల వినియోగంపై పైలట్లకు 15 రోజులు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. స్వామి అయ్యప్ప, శ్రీనివాస్, శ్రీరామ్, వెంకటే శ్వరరావు, కోదండరాం, వీరభద్ర, శివ శంకర్, రైతు లకు డ్రోన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్పర్సన్ అక్కల రిశ్వంత రాయ్, వ్యవసాయ అధికారి గురుమూర్తి, మణిదీప్ వ్యవసాయ శాఖ ఎడిఎ నాగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ద్రాక్షారామంలో రైతులకు డ్రోన్లు అందజేస్తున్న మంత్రి సుభాష్

### స్త్రీ శక్తి పథకం ఎంతో ఉపయోగం

స్త్రీ శక్తి పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ద్రాక్షారామలో నియోజకవర్గస్థాయి "స్త్రీ శక్తి- ఉచిత బస్సు పథకం సక్సెస్ సమావేశం' ఆదివారం నిర్వహించారు.మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొనే ముఖ్యమంత్రి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. కుటుంబ వ్యవస్థలో ముఖ్య భాగమైన స్త్రీ శక్తి విధానాన్నే సూపర్ సిక్స్ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇందు కోసం ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.162 కోట్ల చొప్పున ఏడాదికి రూ.1,942 కోట్ల భారం పడుతుందని అన్నారు. ఈ ప్రయాణ ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఎపిఆర్‌టిసికి చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, నియోజకవర్గ పరిశీల కులు కాకినాడ రామారావు, జనసేన ఇన్ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, వాసంశెట్టి సత్యం పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా సంక్షిప్త వార్తలు

నాయకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

## 'చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి'

ప్రజాశక్తి - తాళ్లరేవు

కాకినాడ జిల్లాకు మల్లాడి సత్యలింగం నాయకర్ పేరు పెట్టాలని ఈ నెల 2న చలో కలెక్టరేట్‌ను నిర్వహిస్తున్నట్లు మల్లాడి సత్యలింగం నాయకర్ నామకరణ సాధన సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కోరంగి పంచాయతీ పెద బొడ్డు వెంకటాయపాలెంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాయకర్ తన యావదాస్తిని విద్యాలయాలు, కళాశాలలు, నిత్య అన్నదానం కోసం దానం చేశారని, అటువంటి మహనీయుని పేరు కాకినాడ జిల్లాకు నామకరణం చేయాలని కోరారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి తాళ్లరేవు, కాజులూరు, కరప మండలాలకు చెందిన ప్రజలు ఎంఎస్ఎన్ ఛార్టీస్ నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్రకు రావాలని అన్నారు. కాకినాడ పట్టణం, రూరల్ ప్రజలు, ఉప్పాడ కొత్తపల్లి, పెద్దాపురం, సామర్లకోట ప్రజలు జగన్నాధపురం బ్రిడ్జి నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్రలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా నాయకర్ చిత్రపటానికి పూలమాలవేసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మాజీ జడ్‌పిటిసి పొన్నమండ రామలక్ష్మి, నాయకులు వాడ్రేవు వీరబాబు, కొపనాతి నాగరాజు, ఒలేటి నరసింహస్వామి, పాలెపు ధర్మారావు, సంగాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బుర్రకథ కళాకారులకు సన్మానం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మెయిన్ రోడ్డు వినాయకుడి గుడి సెంటర్లో బుర్రకథ కళారూపాన్ని ప్రదర్శించిన కళాకారులను ఘనంగా సన్మానించారు. రామచంద్రపురం కు చెందిన బుర్రకథ కళాకారులు అల్లూరి సీతారామరాజు బుర్రకథ కళారూపాన్ని రస రమ్యంగా అద్భుతంగా ప్రదర్శించారు. ప్రముఖ కళాకారుడు, జనసేన పట్టణ అధ్యక్షుడు పొలమరశెట్టి సత్తిబాబు ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త సందక శ్రీను కళాకారులను పూలమాలలు, సాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈపి రాజారావు, కడియం శ్రీను, పుట్టా త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

**దస్తావేజులు పోయినవి**

తూర్పుగోదావరిజిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామానికి చెందిన మావుదూరి పాపారావు S/o. నాగేశ్వరరావు అనునాకు కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ అఫీసునందు రిజిస్ట్రార్ చేయబడిన **R.S/No.508** గల డాక్యుమెంట్ నెంబరు **482/1998** దస్తావేజులు మా ఇంటి దగ్గర నుండి జిరాక్స్ నిమిత్తం కొవ్వూరు వెళ్ళి చుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికిన వారు ఈ అడ్రసుకు ఫోన్ నెంబరుకు తెలియచేయగలరు.

**మావుదూరి పాపారావు**
S/o.నాగేశ్వరరావు
అనంతలక్ష్మి కాలని, దొమ్మేరు గ్రామం
కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా
సెల్.9603087666

**పత్రికా ప్రకటన**

కీ॥శే॥లు బలభద్ర రామారావు.(లేటు)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం గోపవరం గ్రామ పంచాయతీ,D.No. 1-100,కాపురస్తులు బలభద్ర రామా రావు, S/o. నరసింహంగారి కుమారుడు బలభద్ర ఉప్పరయ్య ఇచ్చిన పత్రికా ప్రకటన.
నా తండ్రి బలభద్ర రామారావు గారు గోపవరం గ్రామంలో మా ఇంటి వద్ద **14-2-1987** సం.రం.లో మరణించారు.వీరి మరణం గోపవరం గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు.ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

**బలభద్ర ఉప్పరయ్య**
S/o బలభద్ర రామారావు (లేటు),
D.No. 1-100 గోపవరం గ్రామం,
ఉప్పలగుప్తం మండలం,
సెల్ నెం.9440826338.

**మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ**
**O.S.No.202/2023**

**Between:-**
బొడ్డు వెంకట మురళీ కృష్ణ ...వాది
మరియు
పడాల మాచరావు మరియు ఇతరులు ...ప్రతివాదులు

**D5.** రిషిక్ బిల్డర్స్, రి.ప.బై మెనేజింగ్ పార్టనర్ పసుపేలేటి షాలీని, భర్త పసుపులేటి సుశీల్ కుమార్, పెన్నసర్ అసోసియేషన్ బిల్డింగ్, ఫస్ట్ ఫ్లోరు, టి.ఎస్.నెం. 1080, మెయిన్‌రోడ్, పెద్దాపురం గ్రామం పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.
**D6.** పసుపేలేటి షాలీని, భర్త పసుపులేటి సుశీల్‌కుమార్, డోరునెం.19-1-322/1, బ్యాంక్ కాలనీ, జి-4, కింగ్స్‌ఒపెర, సాయినగర్, పెద్దాపురంగ్రామం పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో 5వ మరియు 6వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావాసమన్సు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.22-09-2025 సం॥రం.** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
**వింజమూరి వెంకటరావు**
అడ్వకేట్,రామారావుపేట
కాకినాడ
కాకినాడ
ది.01-09-2025 సెల్.9866550610

**మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, కాకినాడ**
**I.A.No.1641/2019, I.A.No1642/2019, I.A.No.1643/2019,I.A.No.1644/2019, I.A.No.1344/2019in L.A.O.P.No.6/2001**

**Between:-**
గోర్రెల పద్మావతి మరియు వగైరాలు ...పిటీషనర్స్
మరియు
The Land Acquisition Officer and Special Deputy Collector, A.P.I.I.C. Visakhapatnam, Camp Office at Kakinada (Referring Officer) and others ...రెస్పాండెంట్స్

To రెస్పాండెంట్స్
**R.17** పెట్టిడి తులసి, భర్త రామకృష్ణ,గొరస, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.
**R.18** సందిపాటి రాఘవమ్మ భర్త బాబురావు, పండూరు, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.
**R.19** చీకట్ల పార్వతి,భర్తతిరుపతిరావు(లేటు) యాల్ల వారి వీధి, కాకినాడ, కాకినాడ జిల్లా.
**R.20** పబ్బినీడి పద్మావతి భర్త రాంబాబు, గురజనాపల్లి, తాళ్లరేవు మండలం, కాకినాడ జిల్లా.
**R.21** చీకట్ల రమాదేవి, భర్త నారాయణరావు, కోటిపల్లి, రామచంద్రాపురం, అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నెంబరు పిటిషన్స్‌లో మీకు 17to21 రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.12-09-2025 సం॥రం.** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్స్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
**వింజమూరి వెంకటరావు**
అడ్వకేట్,రామారావుపేట
కాకినాడ
కాకినాడ
ది.01-09-2025 సెల్.9866550610

**వేలం ప్రకటన**
**మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్టులో**
**E.P.No.03/2018 in OS.53/2017 SCJ.Kovvur, Nellore District.**

**Between:-**
Paritala Harikrishna ...DHR
And
Boosi Rajkumar ...JDr

పై నెంబరు అమలు గ్రంధములోDHr కు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం.JDr తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని DHr వేలంకు తీసుకొని వచ్చుచున్నారు. సదరు వేలం **ది08-09-2025వ** తేదీన వాయిదా అయి వున్నది. సదరు వేలం పైకోర్టువారు వాయిదా నాడు ఉదయం **గం॥10.30 ని॥లకు** లగాయతు వేలం జరపబడును. మిగిలిన వివరములకుDHr నుగాని, DHr అడ్వకేటుగారి వద్ద తెలుసుకొనవచ్చును.

**షెడ్యూలు**

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం, అమలాపురం సబ్ రిజిస్ట్రారులో చేరిన సమనస గ్రామం తాలూకు JDr తాలూకు JDr కు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు గల

__అయిటమ్‌నెం.1:-__ రి.స.నెం.127/2బి2 లో య0-22ట్లుకు హద్దులు:
**తూర్పు:-** గంట సూర్యనారాయణమూర్తిగారి భూమి
**దక్షిణం:-** గొల్లపల్లి సీతమ్మగారి భూమి
**పడమర:-** గంట సూర్యనారాయణమూర్తిగారి భూమి
**ఉత్తరం:-** సత్తి సుశీలగారి భూమి

__అయిటమ్ నెం.2:-__ రి.స.నెం.130/1రు లో య.0-30ట్లుకు హద్దులు:
**తూర్పు:-** వాకపల్లి రత్నంగారి భూమి
**దక్షిణం:-** వాకపల్లి రత్నంగారి భూమి
**పడమర:-** వాకపల్లి రత్నంగారి భూమి
**ఉత్తరం:-** సత్తి వెంకట నర్సింహరావు వగైరాల భూమి పై హద్దులు మధ్యగల రెండు అయిటములు వెరశి య.0-52ట్లు భూమి

**DHr Value Rs.6,00,000/-**
**Amin. Value Rs.7,80,000/-**
**JDr Value not given.**

__NB:-__**15-03-2014వ తేదీ రంగాపురం పి.ఎ.సి.యస్.పేర బర్రే చింతామణి వగైరాలు వ్రాయించి యిచ్చిన తనఖాకు లోబడి వేలం వేయబడును.**

**(K.RAJESWARA SASTRY)**
Amalapuram Advocate for DHr
Dt.25-08-2025 Amalapuram,9573518029